రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

## ప్రకాశం



జిల్లా వార్తలు



# మృత్యు శకటం




గుడ్లూరు, మార్చి14 (జాతీయ వార్త): కూలి పనులకు ఆటోలో వెలుతున్న వారిని కారు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా, మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన గుడ్లూరు మండలంలోని మోచర్ల, వీరేపల్లి గ్రామాల మధ్యలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఉలవపాడు మండలం వీరేపల్లి ఎస్టీ కాలనీకి చెందిన ఎనిమిది మంది కూలీలు పొలం పనుల కోసం తెట్టు గ్రామానికి శనివారం ఆటోలో బయలుదేరి వెళ్లారు. వీరి ఆటో హైవేపై వెలుతుండగా విజయవాడ నుంచి చెన్నై వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న యాకసిరి రాములు(50) అక్కడికక్కడే మృతిచెందాడు. వెంకయ్య, యాకసిరి నాగేశ్వరరావు, సుల్తాన్ బాషా, ఇండ్ల పోలయ్య, చేవూరు మహేశ్, పోట్లూరు వెంకటేశ్వర్లు, బాపట్ల అంజయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గుడ్లూరు సీఐ నరేశ్ సంఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను కావలి ఆసుపత్రికి తరలించారు. వెంకయ్య చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు. కాగా, కారులోని వ్యక్తులు రెండు బ్యాగులను తీసుకుని అక్కడి నుంచి పరారవుతూ వాటిని వీరేపల్లి సమీపంలో రహదారి పక్కన పడేశారు. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. అసలు ఆ బ్యాగులో ఏముందన్నది ఎవరూ చెప్పడం లేదు. గంజాయి ఉన్నట్టుగా కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ బ్యాగును స్వాధీనం చేసుకున్నామని, అందులో ఏమున్నది అన్నది పరిశీలించి చెబుతామని పోలీసులు చెబుతున్నారు.

- ఆటోను ఢీకొట్టిన కారు
- ఇద్దరు మృతి, ఆరుగురికి గాయాలు
- వీరేపల్లి ఎస్టీ కాలనీలో విషాదం
- కన్నీరుమున్నీరైన మృతుల కుటుంబీకులు

# పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



**ఉలవపాడు,మార్చి 14 (జాతీయవార్త):** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 16నుంచి జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయి. పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని ఎంఈఓ రమణయ్య కోరారు. శనివారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఆయన 'జాతీయవార్త'తో మాట్లాడారు. పదో తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మండలంలో నాలుగు కేంద్రాల్లో పరీక్షలు ఉంటాయన్నారు. ఉలవపాడు హైస్కూల్‌లో రెండు సెంటర్లు, శ్రీసాయి స్కూల్, రామాయపట్నం హైస్కూల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఒక చీఫ్ సూపరింటెండెంట్, నలుగురు డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, 36మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పరీక్ష కేంద్రాల్లోని ఒక్కో గదిలో 16 నుంచి 24 మంది కూర్చొనేలా బల్లలు ఏర్పాటు చేశామని, ఎక్కడైనా నేలపై కూర్చొని పరీక్ష రాస్తున్నట్లు ఫిర్యాదులు అందితే సంబంధింత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల కోసం ఆయా కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడామని, పదోతరగతి హాల్ టికెట్ చూపించి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాల జాబితాను ఆర్టీసీ అధికారులకు అందజేశామన్నారు. ఆయా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

## గ్యాస్ ఏజన్సీ తనిఖీ



**గుడ్లూరు, మార్చి14 (జాతీయ వార్త):** మండలంలోని వినాయక హెచ్ పి గ్యాస్ ఏజెన్సీని తహశీల్దార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏజెన్సీలో ఎల్పీజీ సిలిండర్ల నిల్వ విధానం, స్టాక్ రిజిస్టర్లు, సరఫరా, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. వినియోగదారులకు సమయానికి సిలిండర్ల సరఫరా జరుగుతున్నదా, అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశాలపై కూడా విచారణ జరిపారు. అక్రమాలు గమనిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. ప్రజలు సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## టెన్త్ విద్యార్థుల కోసం పూజలు

**ఉలవపాడు,మార్చి 14 (జాతీయవార్త):** పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షిస్తూ ఉలవపాడులోని శ్రీ సాయి హైస్కూల్ యాజమాన్యం సాయి బాబా మందిరంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ, కేశవరపు జాలిరెడ్డి, 10వ తరగతి విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ మాట్లాడుతూ విద్యార్థులు భయాన్ని వీడి పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






## పరీక్ష మెటీరియల్ పంపిణీ

**ఉలవపాడు,మార్చి 14 (జాతీయవార్త):** మండలంలోని భీమవరం హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరావు, దార్ల అంకయ్య, శ్రీధర్, మస్తాన్ వలి, చిట్టిబాబు, హేమలత, సుబ్బారావు, సిబ్బంది బుజ్జయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుర్రా

**ఉలవపాడు,మార్చి 14 (జాతీయవార్త):** మండలంలోని చాకిచర్ల గ్రామంలో చల్లా పెద్దకోటయ్య, నాగరతమ్మల కుమారుడు హరికృష్ణ, త్రివేణి వివాహ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546